నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# సంగారెడ్డి

మంగళవారం 21 నవంబర్ 2023 | TUESDAY, NOVEMBER 21, 2023 | SANGAREDDY | పేజీలు : 12 PAGES

మూడు గంటల కరెంటుతో..

కాంగ్రెస్‌ను నమ్మలేమంటున్న రైతులు

# ఆగమైతం

- ఎద్దు, ఎవుసం తెల్వని రేవంత్ పిచ్చికూతలు
- 10హెచ్‌పీ మోటర్లు పెట్టాలంటే వేల ట్రాన్స్‌ఫార్మర్లు అవసరం
- పీసీసీ చీఫ్ వ్యాఖ్యలపై మండిపడుతున్న రైతులు
- ధరణితో దళారులకు చెక్
- సాఫీగా భూముల రిజిస్ట్రేషన్లు
- నాటి విద్యుత్ కోతలు, భూ సమస్యలను గుర్తు చేసుకుంటున్న అన్నదాతలు






ఒకనాడు కరెంట్ కోతలతో అల్లాడిపోయిన రైతులు ఇప్పుడు 24 గంటల ఉచిత విద్యుత్‌తో దర్జాగా పంటలు పండించుకుంటున్నారు. ప్రశాంతంగా సాగిపోతున్న రైతుల జీవితాల్లో కాంగ్రెస్ నేతల వ్యాఖ్యలు గుబులు రేపుతున్నాయి. మూడు గంటల కరెంట్ చాలని, 10హెచ్‌పీ మోటర్లు పెట్టుకోవాలంటున్న పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలపై సర్వత్రా నిరసనలు వ్యక్తమవుతున్నాయి. కాంగ్రెస్ పాలనలో తాము అనుభవించిన విద్యుత్, భూసమస్యలను తలచుకొని కర్షకులు అల్లాడి పోతున్నారు. 24 గంటల కరెంట్ వృథా అంటున్న హస్తం పార్టీకి ఓటేస్తే మళ్లీ కటిక చీకట్లు తప్పవని రైతులు ఆందోళన చెందుతున్నారు.మరోవైపు, 10 హెచ్‌పీ మోటర్లు పెట్టాలన్న రేవంత్ వ్యాఖ్యలపై విద్యుత్ నిపుణులు తూర్పారబడుతున్నారు. ధరణితో దళారులకు చెక్‌పడింది. స్లాట్ బుక్ చేసుకుంటే నేరుగా తహసీల్ కార్యాలయానికి వెళ్లి సాఫీగా భూముల రిజిస్ట్రేషన్ చేసుకొని ఇంటికి వస్తున్నారు. కాంగ్రెస్ వస్తే పాత రోజులు వస్తాయని రైతులు ఆందోళన చెందుతున్నారు.

*- సంగారెడ్డి (నమస్తే తెలంగాణ), నవంబర్ 20*



అందోల్: గౌడల ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్, పల్లె రవికుమార్ గౌడ్, మఠం భిక్షపతి, బీఆర్ఎస్ నాయకులు

# తెలంగాణలో గౌడన్నల బతుకులు మారాయి

తెలంగాణ పాలనలో గౌడ కులస్తుల బతుకులు మారాయని అందోల్ బీఆర్ఎస్ అభ్యర్థి చంటి క్రాంతికిరణ్ అన్నారు. సోమవారం మండలంలోని తాలెల్మ రేణుకాఎల్లమ్మ ఆలయ ఆవరణలో గౌడ కులస్తుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా క్రాంతికిరణ్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం కులవృత్తులకు పూర్వ వైభవం తెచ్చిందన్నారు. అందోల్, అల్లాదుర్గం, టేక్మాల్ మండలాల రైతుల పంట పొలాలు సస్యశ్యామలం చేసేందుకు నిర్మించిన ప్రాజెక్ట్‌కు సైతం గౌడల కులదైవం రేణుకాఎల్లమ్మ తల్లి పేరు పెట్టినట్లు తెలిపారు. సీఎం కేసీఆర్ చల్లని చూపులతో గీత, కల్లు వృత్తిపై ఆధారపడిన కుటుంబాలు దర్జాగా వ్యాపారాలు చేసుకుంటున్నాయని, ఉమ్మడి రాష్ట్రంలో చితికిపోయిన బతుకుల్లో కేసీఆర్ వెలుగులు నింపారన్నారు. అందుకు కృతజ్ఞతగా మీరందరూ కారుగుర్తుకు ఓటేసి, సీఎం కేసీఆర్ మీపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని పిలుపునిచ్చారు.

*-అందోల్, నవంబర్ 20*

12

- గీత కార్మికులకు అన్ని రకాలుగా అండగా ఉంటా.. ఆశీర్వదించండి
- ఎమ్మెల్యే అభ్యర్థి చంటి క్రాంతికిరణ్
- కాంగ్రెస్ పాలనలో కల్లు దుకాణాలు మూతపడ్డాయి
- గీత కార్పొరేషన్ చైర్మన్ పల్లె రవికుమార్ గౌడ్
- వేలాదిగా తరలివచ్చిన గీత కార్మికులు
- బీఆర్ఎస్ అభ్యర్థి క్రాంతికిరణ్‌కు మద్దతు
- తాలెల్మలో ధూంధాంగా గౌడన్నల ఆత్మీయ సమ్మేళనం
- అందోల్ బీఆర్ఎస్ అభ్యర్థి చంటి క్రాంతికిరణ్, కార్పొరేషన్ చైర్మన్లు పల్లె రవికుమార్‌గౌడ్, భిక్షపతి

# అభివృద్ధిని చూసి ఆదరించండి

- సంగారెడ్డి నియోజకవర్గ ప్రజలకు అండగా ఉంటా
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చింతా ప్రభాకర్
- కంది మండలంలో జోరుగా ఎన్నికల ప్రచారం
- ఘన స్వాగతం పలికిన మహిళలు, బీఆర్ఎస్ కార్యకర్తలు

3



కంది మండలం చెర్లగూడెం ప్రచారంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి చింతా ప్రభాకర్

# కాంగ్రెస్‌కు ఓటేస్తే రాష్ట్రంలో విధ్వంసం

- అధికారం ఇస్తే మళ్లీ అరవై ఏండ్లు వెనక్కి
- బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి, సంక్షేమం
- కాంగ్రెస్‌ను నమ్మి మోసపోవద్దు
- గత పాలనలో అభివృద్ధి శూన్యం
- జిన్నారం ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి



9

జిన్నారం:ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డికి తిలకం పెడుతున్న ఎంపీటీసీ స్వాతీప్రభాకర్‌రెడ్డి

# స్థానికేతరులకు స్థానం లేదు

- స్థానికుడిగా మరోసారి ఆశీర్వదించండి.. మరింత అభివృద్ధి చేస్తా..
- కాంగ్రెస్‌ను నమ్మి ఆగంకావద్దు
- బీఆర్ఎస్‌తోనే అన్ని వర్గాల అభివృద్ధి
- ఝరాసంగం ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే అభ్యర్థి కొనింటి మాణిక్‌రావు



2

ఝరాసంగం ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ అభ్యర్థి మాణిక్‌రావు